మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 7 అక్టోబరు 2024 | పేజీలు 8

## సోమవారం జిల్లాలో రెవెన్యూ శాఖ మంత్రి
# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** సోమవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గానికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సోమవారం మధ్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్ లో బయలుదేరి 3 గంటలకు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకుంటారని, అక్కడి నుండి 3:30 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనులను ప్రారంభించి, సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు కల్వకుర్తి పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు కల్వకుర్తి పట్టణంలోని సిసి రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి పనులు, జూనియర్ కళాశాల, కేజీబీవీ ని ఇంటర్ స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనుల్లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి పాల్గొంటారని ఆయన తెలిపారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు కల్వకుర్తి మండలం లోని గుండూర్ చేరుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రారంభించి, అనంతరం సాయంత్రం 6:00 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కుస్మాండ దేవిగా జోగులాంబ అమ్మవారు

- వేలాది గా తరలివచ్చిన భక్తులు
- కోరికలు తీర్చే అమ్మవారికి మొక్కులు
- తుంగభద్ర నదిలో స్నానాలు
- విద్యుత్ అలంకరణలతో ఆలయాలు




**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** దరహాసము చేయుచు (అవలీలగా) బ్రహ్మాండమును సృజించునది గావున ఈ దేవి 'కూష్మాండ' అను పేరుతో విఖ్యాత యయ్యెను. ఈమె సూర్య మండలాంతర్వర్తిని. ఈమె తేజస్సు నిరుపమానము. ఈమె యొక్క తేజోమండల ప్రభావముననే దశదిశలు వెలుగొందుచున్నవి. బ్రహ్మాండము లోని సకల వస్తువులలో, ప్రాణులలో గల తేజస్సు ఈమె ఛాయయే. 'అష్టభుజాదేవి' అని కూడా అనబడు ఈమె ఎనిమిది భుజములతో విరాజిల్లిచుండును. ఏడు చేతులలో వరుసగా కమండలువు, ధనుస్సు, బాణము, కమలము, అమృతకలశము, చక్రము, గద – అనునవి తేజరిల్లుచుండును. ఎనిమిదవ చేతితో సర్వసిద్ధులను, నిధులను ప్రసాదించు జపమాల యుండును. ఈమెయు సింహవాహనయే. భక్తులు ఈ దేవిని చక్కగా ఉపాసించుటచే పరితృప్తయై ఈమె వారి రోగములను, శోకములను రూపుమాపును. ఈమె భక్తులకు ఆయుర్యశోబలములు, ఆరోగ్యభాగ్యములు వృద్ధిచెందును. కొద్దిపాటి భక్తిసేవలకును ఈదేవి ప్రసన్నురాలగును.

**– కోరికలు తీర్చే జోగులాంబ దేవికి భక్తుల మొక్కులు :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామిలు విరాజుల్లుతున్న అలంపూర్ పుణ్యక్షేత్రంలోని అమ్మవారి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం రోజు వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని అమ్మవారి ఆలయంలో క్యూలైన్లో వేలాదిమందిగా గంటల తరబడి నిలబడి జోగులాంబ దేవి అమ్మవారి దర్శనానికి అనుకున్న మొక్కులు తీరుతాయని భక్తులు అమ్మవారికి సమర్పించుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు గంటల నిలబడి అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలం. తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక ఐదవ శక్తి పీఠంగా విరాజుల్లుతున్న జోగులాంబ అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండడంతో ఆంధ్ర ప్రదేశ్ ,కర్ణాటక, మహారాష్ట్ర ,తెలంగాణ, రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలి రావడంతో అధికారులు ఆశ్చర్యపోయారు.

**– తుంగభద్రా నదిలో భక్తుల స్నానాలు :** జోగులాంబ దేవి అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారుజామునే తుంగభద్ర నది పుష్కర ఘాటు నందు వేలాది మంది భక్తులు తుంగభద్రమ్మను స్మరించుకుంటూ స్నానాల ఆచరించి నదికి హారతులు ఇచ్చారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో తుంగభద్రా నదిలో స్నానమాచరిస్తే చేసుకున్న పాపాలు తొలగిపోతాయని అనుకున్న కోరికలు నెరవేరుతున్నాయని భక్తుల యొక్క ప్రగాఢ నమ్మకం. నదిలో భక్తులు స్నానమాచరించడానికి ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. నదిలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు గజ ఈతగాలను ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది.



**– విద్యుత్ అలంకరణలతో ఆలయాలు :** తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో జరుగుతుండడంతో మొదటి రోజు నుండి ఆలయ అధికారులు బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి ఆలయాలకు విద్యుత్తు దీపాలను అలంకరణ చేసి అంగరంగ వైభవంగా భక్తులు సేద తీర్చుకునే విధంగా ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలలో చలువ పందిరీలను భక్తులకు తాగడానికి నీటి వసతి అలాగే భక్తులు రాత్రి సమయంలో ఆలయాలలో బస చేయడానికి అన్ని వసతులను కల్పించారు. భక్తులను కనువిందు చేసే విధంగా జోగులాంబ దేవి అమ్మవారి ఆలయ బయట నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ సహకారంతో
# జోగులాంబ దేవాలయం అభివృద్ధి చేస్తాం

- బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60000 ఉద్యోగాలు అందించాం
- స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ని 20460 కోట్లతో ఏర్పాటు చేశాం
- రాష్ట్రం దేశంలో సంపత్ కుమార్ ఒక శక్తి వంతుడు
- ఆలయాలను దర్శించుకున్న మంత్రి
- రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా తెలంగాణ రాష్ట్రంలోని వీరాజీలుతున్న జోగులాంబ దేవి అమ్మవారి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఆర్కియాలజికల్ పురావస్తు శాఖ అధికారుల, సహకారంతో వారితో చర్చించి అమ్మవారి ఆలయాలను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు ,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం రోజు మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకోవడానికి రాగా వారికి ఆలయ ఈవో అర్చకులు

మిగతా 2లో

# నేడు కల్వకుర్తికి మంత్రి పొంగులేటి రాక.....

- రూ. 43. 32 కోట్లతో అభివృద్ధి, శంకుస్థాపన పనులు ప్రారంభం...
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడమే లక్ష్యం...
- స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి, శంకుస్థాపన పనులను ప్రారంభించేందుకు రా అన్నారు, ఆదివారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజక వర్గానికి మంత్రి రాక సందర్భంగా రూ. 43. 32 కోట్ల నిధులతో పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలలో ఐదింటిని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు, సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు, రూ. 18 వేల కోట్లు రిలీజ్ చేసి రుణమాఫీ చేయడం జరిగిందని, కొన్ని సాంకేతిక సమస్యల వల్ల కొందరికి రుణమాఫీ కానీ మాట వాస్తవమని త్వరలో వాటిని క్లియర్ చేసి రైతులకు అందజేస్తామన్నారు, రైతులు ఎక్కడ నిరాశ చెందవద్దని అర్హులైన వారందరికీ రుణమాఫీ అవుతుందన్నారు, అదేవిధంగా ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులను అందజేసే ప్రక్రియలో భాగంగా వెల్దండ మండలం లోని కంటోన్ పల్లి, ఆమనగల్ మండలం లోని విఠాయిపల్లి గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ కార్డుల ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని, త్వరలో రాష్ట్రమంతటా సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రక్రియకు శ్రీకారం చుడతారని ఎమ్మెల్యే వెల్లడించారు. మంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు, నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఈ సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు రవీందర్, బాలు నాయక్, నాయకులు పుస్తకాల రాహుల్, సంతు యాదవ్, జమ్ముల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## చీకటిలో ఉన్న తండాలను వెలుగు నింపిన యువకుడు మానవత్వం చాటుకున్న జరుపుల భాస్కర్ నాయక్:





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో మంగలి గడ్డ తండా గ్రామ పంచాయతీకి గల తండాలకు రుఎఎ 60,000/-లతో 60 వీధి దీపాలు తమ సొంత నిధులతో జరుపల భాస్కర్ ఆదివారం మొదలుకుంట తండా, నాయక్ తండ, లాక్యతండ లో మాజీ డిప్యూటీ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ చేతుల మీదుగ అందజేశారు.అలాగే కాంగ్రెస్ ఎస్టీ సెల్ శ్రీనివాస్ నాయక్, యువ నాయకులు సీతారాం నాయక్, జటావత్ మహేష్ శ్రీను, రమేష్, రాజు నాయక్, తండా నివాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండల కేంద్రంలో దసరా సందర్భంగా ఘనంగా దేవి నవరాత్రులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** దేవి నవరాత్రులలో భాగంగా మిడ్జిల్ మండల కేంద్రం లో ఉన్నటువంటి ఈదమ్మ దేవాలయంలో నాలుగవ రోజు అమ్మవారు కూష్మాండ దుర్గ అలంకారం గా భక్తులకు దర్శనమిచ్చారు .భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. మహిళలు చిన్నారులు బతుకమ్మలు ఆడినారు.ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీ నాయకులు,యువకులు, చిన్నారులు కొలటాలు వేశారు.

## కామ్రేడ్ లక్ష్మీదేవమ్మకు .. ఎమ్మెల్యే మెగా రెడ్డి ఘన నివాళి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇటీవలే మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి నివాళులు అర్పించారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ్ సాయి మండపంలో ఏర్పాటు చేసిన పాల్గొన్న ఆయన అమరజీవి లక్ష్మీదేవమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. పార్టీ అభ్యున్నతికి లక్ష్మీదేవి అమ్మ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ డైరెక్టర్ నీ పరామర్శించిన మాజీ జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో అనారోగ్యంతో ఉన్న %దీ=ూ% నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ దేశీ వెంకటేష్ యాదవ్ నీ మదనాపురం మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మహానంది కృష్ణయ్య యాదవ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. వీరితోపాటు మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షులు బిట్లి యాదగిరి, టౌన్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, ప్రవీణ్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, కురుమూర్తి, కొత్తపల్లి మాసన్న, మాజీ ఎంపీటీసీ రామ్ చందర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులపై ఉన్న అన్ని కేసులు తొలగించాలి జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో -ఆర్డినేటర్

### - బ్యాగరి వెంకటస్వామి

**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులపై ఉన్న అన్ని కేసులు తొలగించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరీ వెంకటస్వామి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోరాటంలో ఉద్యోగుల త్యాగం మరువలేనిదన్నరు. స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన ఎన్నో పోరాటాల్లో ఉద్యోగులు ముందుండి నడిపించారని తెలిపారు. ఉద్యోగులపై నమోదైన కేసులు తొలగించడంలో ప్రభుత్వం పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా కేసులకు సంబంధించి నోటీసులు రావడంతో భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కేసుల కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఊరట కలిగించేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.

### కేంద్ర ప్రభుత్వ సహకారంతో

# జోగులాంబ దేవాలయం అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)





మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారి ఆలయాలలో పూజలు అనంతరం హరిత టూరిజం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, అలంపూర్ జోగులాంబ అమ్మవారిని బాల బ్రహ్మేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం మా అదృష్టమని అన్నారు. జోగులాంబ దేవి అమ్మవారిని అభివృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున కేంద్రంతో మాట్లాడి ఆలయాలకు నిధులు ఎక్కువగా తీసుకువచ్చి అభివృద్ధి చేసే విధంగా తప్పనిసరిగా చేసి చూపిస్తామని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలకు ఎలాంటి నిధులు సమకూర్చకుండా విడుదల చేయకుండా అభివృద్ధిని వెనక్కి నెట్టివేసిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కానీ దేవాదాయ శాఖ మంత్రి కానీ ఎవరు అభివృద్ధి చేయాలనే ఆలోచన బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఆలోచన తట్టలేదన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను ఉద్యోగాలు లేకుండా గురి చేస్తే కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని రూ 20460 కోట్ల రూపాయలతో నిరుద్యోగుల కొరకు ఏర్పాటు చేశామని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ కాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఎంతో లాభం చేకూర్చామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 గ్రూప్ 2 మరియు గ్రూప్ త్రీ సంబంధించిన ఉద్యోగ కల్పన గురించి ఎప్పటికప్పుడు తెలియజేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేసిన జాబ్ క్యాలెండర్ పనికొస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 60 వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు అందించామని తెలిపారు. డీఎస్సీ పరీక్షలు నిర్వహించి 100 రోజుల లోపు రిజల్ట్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పదివేల మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ కుమార్ రాష్ట్రమే ,దేశం లో ఒక మహాశక్తి నాయకుడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఒక శక్తిగా ఎదుగుతూ అంచలంచలుగా ముందుకు పోతున్న సంపత్ కుమార్ ను అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు అన్నివేళలా అండ దండాలు ఉంటాడని సంపత్ కుమార్ కు ఆలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయడానికి మా వంతుగా ముఖ్యమంత్రి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని కార్యకర్తలకు అండగా సంపత్ కుమార్ ఉన్నాడని అర్ధరాత్రి ఆయన ఇల్లు కట్టిన మీ సమస్యలను పరిష్కరించే నాయకుడని తెలిపారు. గత ఎమ్మెల్యే ఎన్నికలలో సంపత్ కుమార్ గెలిచి ఉంటే ఈరోజు మాతోపాటు మంత్రి అయ్యేవాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ ,ఆలయ పాలకమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, అడ్డాకుల రాము ,గోపాల్ ,కాంగ్రెస్ నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు శాలు భాష, బుచ్చన్న ,నరసింహ, వివిధ మండలాలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ కు పూర్వ వైభవం తెస్తాం

### - బాధ్యతలు స్వీకరించిన నూతన బాధ్యులు




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ సమస్యల సాధనకు నిరంతరం శ్రమిస్తూ పి ఆర్ టి యు టి ఎస్ కు పూర్వ వైభవం తెస్తామని ఆ యూనియన్ నూతన అధ్యక్షులు జి. మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి లు ఆదివారం పి ఆర్ టి యు భవన్ లో జరిగిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ విద్య, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తు పి ఆర్ టి యు టి ఎస్ ను మరింతగా బలోపేతం చేస్తామని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మదన్, సుధాకర్ రెడ్డి లను రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు వివిధ మండలాల బాధ్యులు ఘనంగా సత్కరించి అభిన%శీ%దించారు. అనంతరం జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన యం ఈ ఓ లను సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మాజీ అధ్యక్షులు బుచ్చా రెడ్డి, గట్టు వెంకట్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామ్ రెడ్డి, నాయకులు జైపా ల్ రెడ్డి, గోపాల్ గౌడ్,గోపాల్ నాయక్ , తిమ్మా రెడ్డి, రాజశేఖర్ గౌడ్, బుచ్చా రెడ్డి, అశ్విని చంద్ర శేఖర్, ప్రతాప్ రెడ్డి, ఎల్లయ్య, పురుషోత్తం, సురేష్ రెడ్డి,రాంచంద్రయ్య, శ్రీ నివాస్ రెడ్డి, అత్తర్ అహ్మద్, కవిత, జయ ప్రద , ఉదయ్ కుమార్, అంజయ్య, పురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి పల్లి లోవైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు తెలకపల్లిమండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ప్రత్యేకంగా పూజలు ఏర్పాటు చేసిన మండపాలలో కొలువైన దుర్గా మాతను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తు న్నారు. మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు ఆదివారము నాలుగవ రోజురోజు అమ్మ వారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు పూజా కార్యక్రమంలో వేముల శ్రీనివాసులు వేముల నిర్మల కుమారుడు వేముల శ్రీకాంత్ వేముల సాహితి దుర్గామాత దగ్గర పూజలు చేసిఅన్నదానం అన్నదానం చేయడం జరిగిందిఈ సందర్భంగా పలువురు మహిళలు బతుకమ్మ సంబరాలు భక్తి శ్రద్ధలతో సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ నిర్వాహకులు గ్రామ పెద్దలు దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి లోపాల్గొన్నారు.

## విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం..

### - వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా..

#### - రాజవంశీయులు శ్రీకృష్ణదేవరావు తో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రత్యేక సమావేశం...



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : ఈ నెల 12న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని వనపర్తి ఎమ్మెల్యే తడిమేగా రెడ్డి పిలుపునిచ్చారు శనివారం రాత్రి వనపర్తి రాజవంశీయులు అయినా శ్రీకృష్ణదేవరావు, ఆయన కుమారుడు ఆరుద్రదేవరావును వనపర్తి రాజప్రసాదంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కలిసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకృష్ణదేవరావు ఇచ్చిన ఆతిథ్యాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా సమావేశంలో వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై, రానున్న విజయదశమి ఉత్సవాల ఏర్పాటు పై చర్చించారు.. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణ దేవరావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, గోపాల్పేట మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## నాలుగవ రోజురామ్ రెడ్డి పల్లి లో కొనసాగుతున్న బతుకమ్మ సంబరాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామాలలో ఆదివారము నాలుగవ రోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. మండల పరిధిలో రామ్ రెడ్డి పల్లి లో దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లిఆధ్వర్యంలో మహిళలు తీరక్క పూలతో బతుకమ్మను తయారుచేసి ఆట ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దుర్గ మాత కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## యువత ప్రతి ఒక్కరు క్రీడలపై ఆసక్తి చూపాలి....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** యువత ప్రతి ఒక్కరూ క్రీడల పై ఆసక్తి చూపాలని టిఆర్ఎస్ మండల నాయకులు తళ్ళ సురేష్ గౌడ్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో తళ్ల సురేష్ గౌడ్ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టవర్నమెంట్ ప్లేయర్లకు టీ షర్ట్స్ లను అందజేశారు, ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో దేవయ్య, మాణిక్యారావు, బచ్చలకూర రమేష్, గొడుగు రవి, పేరా కృష్ణ,జోగు మహేష్, గొడుగు సురేష్, నల్లింగి శ్రీశైలం, బాల్మూరి శివ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక



**చారకొండ, మేజర్ న్యూస్:** ధర్మ సమాజ్ పార్టీ నూతన మండల కమిటీని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్, ఎంజేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు రాధకృష్ణ మహరాజ్ సమక్షంలో ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడిగా చారకొండ చంద్రశేఖర్ మహరాజ్, ఉపాధ్యక్షుడిగా వంకేశ్వరం వెంకటేష్ మహరాజ్, కార్యదర్శిగా కావలి మల్లేష్ మహరాజ్, కోశాధికారిగా బండపల్లి నాగర్జున మహరాజ్, సభ్యులుగా కొండల్ మహరాజ్, ఉదయ్ మహరాజ్, గణేష్ మహరాజ్, మహేష్ మహరాజ్, ఆయోధ్య మహరాజ్, అని మొగులయ్య మహరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పు సురేష్ మహరాజ్, ఎంజేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ లో 1995.96 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చదువుకున్న పాఠశాలలో ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గడిపారు అనంతరం 1995.96వ ఫౌండేషన్ ఏర్పాటు చేసుకున్నారుఈకార్యక్రమంలో విద్య బోధించిన ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి. ఉపాధ్యాయులునరసింహారెడ్డి జంగారెడ్డి సుధాకర్ రెడ్డి. రఘురాములు. గోసుల రాములు. ను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందించారుఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు. డీసీపీ శ్రీనివాస్. లింగం. వీరారెడ్డి నరసింహా రామకృష్ణారెడ్డి మల్లేష్ లింగం రామకృష్ణ రామేశ్వర్ సింగ్ చంద్రశేఖర్ రెడ్డి. రాజు. వినోదు లక్ష్మయ్య. రాజబాబు. అంజయ్య లక్ష్మణ్.లాల్ సింగ్ నవీన్. మేరాజ్ లక్ష్మయ్య జంగయ్య నందితా స్వప్న బాలమణి అమీరా స్వప్న.సుభాషిని. పద్మ స్వాతి తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లలతాదేవి రూపం అలంకరణ భక్తులకు దర్శనం



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో నాలుగోవ రోజు అమ్మవారి అలంకరణ శ్రీ లలితాదేవి అలంకరణలో పూజలు అందుకోవడం జరిగింది పూజలు చేసిన భక్తులు మిరియాల వెంకటేశ్వర్లు నోముల ఆంజనేయులు గౌడ్ ఎలిజాల మహేష్ భోగరాజు శంకర్ బట్టి బలరాం నోముల పరమేష్ గౌడ్ నోముల భరత్ గౌడ్ వారి కుటుంబ సతి సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేసిన సందర్భంగా వారికి దేవాలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది భక్తులు పూజ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడేది ఐజేయు సంఘం ఒక్కటే.

- ఆరోగ్యం, ఆవాసం, పిల్లల విద్య సాధించేవరకు పోరాటం.
- ఏ పార్టీకి ప్రభుత్వానికి ఐజేయు అనుబంధం కాదు.
- టి యు డబ్ల్యూ జె ఐ జె యు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ ఆలీ.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమం కోసం గడిచిన ఆరు దశాబ్దాలకు పైగా కేవలం జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరాయంగా పోరాటం చేసిన ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘం ఒకటేనని టి యు డబ్ల్యూ జె ఐ జె యు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళన సమావేశం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత్రికేయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నల్లమలపాత్రికేయుల..సాక్షిగా 33 జిల్లాల్లో నేడు టి యు డ్యూ డబ్ల్యూజేఐ జేయు యు సంఘంలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. గత యూనియన్ ప్రస్తుత%శీ% అబసాన దశలో ఉంటూజీవశ్చంగా ఆ సంఘాన్ని ఎత్తేసే ఆలోచనలో ఉన్నారని గత ప్రభుత్వాల్లో కూడ ఐజెయూభాగస్వామ్యం, పోరాట పటి నిబద్ధతతో ఉన్న ఈ సంఘము గత 20 ప్రభుత్వాలను చూసిన ఘన చరిత్రకలదన్నారు. ఈ సంఘానికి 29 రాష్ట్రాల్లో యూనియన్లు అనుబంధం ఉండడం వేషం గర్వించిన దగ్గర విషయం అన్నారు దేశంగర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సంఘం ఏ పార్టీకీ అనుకూలం కాదని, జర్నలిస్ట్ సంక్షేమం కోసం మాత్రమే పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలపై ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి వరకు జర్నలిస్టు సంక్షేమం కై పోరాట చరిత్రాగలదన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల ప్రాణాలు తీసుకున్నప్పుడు, అలాగే ఆనాడు మావోయిస్టులు సైతం పాత్రికేయులను పొట్టన పెట్టుకున్న సందర్భంగా కూడా ఈ సంఘం పై రెండు సందర్భాలలో వారి తీర్పు కు వ్యతిరేక పోరాట%శీ% చేసి మహిష్కరణ సంఘటన చోటు చేసుకోకుండా వ్యతిరేకంగా పోరాటం చేసి భవిష్యత్తులో అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాత్రికేయుల పక్షాన నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. పాత్రికేయుల ప్రధాన డిమాండ్లు మూడే.. రాష్ట్రంలో ఉన్న పాత్రికేయుల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు ఏమి కాదని ప్రధానంగా పాత్రికేయుల ఆరోగ్యం కోసం హెల్త్ కార్డు ద్వారా పది లక్షల వైద్య సదుపాయాలు అందించడం, పాత్రికేయుల దీర్ఘకాలిక సమస్య అయిన ఇండ్ల స్థలాల కేటాయింపు, పాత్రికేయుల పిల్లల విద్య అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేయించడమే లక్ష్యంగా సంఘం ముందుకు వెళుతుందన్నారు. దురదృష్టం కొద్దీ గత ప్రభుత్వంలో కేవలం 2 సం.రాలు మాత్రమే హెల్త్ కార్డు పనిచేసింది. వందల కోట్ల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం కార్పొరేట్ హాస్పిటలకు బకాయి పడ్డందున పాత్రికేయులకు కార్పొరేట్ హాస్పిటల్ ట్రీట్మెంట్ లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు నెలల నుండి ప్రత్యేక కసరత్తు చేస్తున్నారని ఆ పరిణామం తుది దశకు చేరుకుందన్నారు. కరోనా సమయంలో రిపోర్టర్లకు నిమ్స్,, గాంధీ లలో ట్రీట్మెంట్ ఇప్పించి కాపాడుకున్నా మనీ గుర్తు చేశారు.గత కరోనా నాటినుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 270 మంది జర్నలిస్టు చనిపోతే బషీర్బాగులో ఉపవాస దీక్షలతో పోరాటాలకు దిగామని గత ప్రభుత్వం అయినా కరుణించలేదని అప్పట్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వచ్చి మనకు సంఘీభావం తెలిపిన వ్యక్తి గానేడు సీఎం కావడం శుభ పరిణామం అని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో మన డిమాండ్ల సాధన సుసాధ్యం అవుతుందని, లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయుల పక్షాన పోరాటం చేసేందుకు వెనుకాడే ప్రసక్తి లేదన్నారు. రానున్న దీపావళి నాటికి టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. అక్రమాలకు తావు లేకుండా, నిజాయితీగా పని చేసే వారికి అర్హులైన వారికి ఫలితాలు అందేలా, యూనియన్ లో నిష్పక్షపాతంగా పనిచేసే వారు సైనికులుగా, బాధ్యతగా పనిచేయాలనిపిలుపునిచ్చారు. ఇప్పటికే పదివేల మంది గ్రామీణ స్థాయి విలేకరులకు సభ్యత్వం నమోదు అయ్యిందని, గ్రామీణ స్థాయి విలేకరుల పునాదుల మీద యూనియన్ పతిష్ట కలిగిందన్నారు. చనిపోయిన లింగాల పాత్రికేయుడు రఘుపతి రాథోడ్ కుటుంబానికి నెలలోపు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఇప్పించ డం తో పటు అతని భార్యకు నెల నెల పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్, రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు కార్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, శ్యాంసుందర్, వెంకట్ రెడ్డి, సాయిబాబా, శ్రీధర్, . శ్రీనివాసరావు, లక్ష్మీపతి, రాజు, బాలరాజు, శంకర్ నాయక్, వెంకటయ్య, ప్రభాకర్, తాహెర్, రాఘవేందర్, రవి, నేనవత్ రాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జిల్లాలో మంత్రి కొండా సురేఖ పర్యటన - కలెక్టర్ బాదావత్ సంతోష్

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.సోమవారం ఉదయం 12:00 గంటలకు హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్లు బయలుదేరి 12 :50 గంటలకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంటారు. అనంతరం రోడ్డు మార్గాన ఉమామహేశ్వర దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడినుండి రోడ్డు మార్గాన అచ్చంపేటకు చేరుకొని భోజనానంతరం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణతో కలిసి పాల్గొని, సాయంత్రం 4:20 గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి మెదక్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రవికిరణ్ గౌడ్ ను సన్మానించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన అక్కల మహదేవన్ గౌడ్ అక్కల పద్మమ్మ దంపతుల కుమారుడు అక్కల రవి కిరణ్ గౌడ్ మొన్న వెలువడిన డి ఎ స్సి ఫలితాల్లో స్కూల్ అసస్టెంట్ పిజికల్ డైరక్టర్ గా మరియు యస్ జి టి (పిఈటి) గా జిల్లా మొదటి ర్యాంక్ సాధించినందున స్థానిక ఎంఎల్ఏ జి మధుసూదన్ రెడ్డి రవి కిరణ్ గౌడ్ ను అభినందించి శాల తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, మహాదేవగౌడ్ పాల్గొన్నారు.

## రామచంద్రయ్యకు రూ లక్ష ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలం కేశంపేట గ్రామానికి చెందిన రామచంద్రయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యాడు నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఆర్థికపరమైన సహాయాన్ని అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన బాధితుడికి మెరుగైన చికిత్స చేసుకునేందుకుగాను లక్ష రూపాయల %ూాజ% ని ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు సత్యశ్రీలా రెడ్డి సురేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగులపై ఉన్న అన్ని ఉద్యమ కేసులు తొలగించాలి. - బ్యాగరి వెంకటస్వామి



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు చేసిన పోరాటం త్యాగం మరువలేనిది. స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన ఎన్నో ఉద్యమాలు పోరాటాలు ఉద్యోగులు ముందుండి నడిపించిన చరిత్ర వారిది. ఒకానొక దశలో ఉద్యోగాలు ప్రాణాలు సైతం కోల్పోవడానికి సిద్ధపడ్డారు. అలాంటి ఉద్యోగులపై నమోదైన కేసులు గత ప్రభుత్వం పదేళ్లలో తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా, నేడు ఉద్యోగులకు ఆ కేసులకు సంబంధించిన నోటీసులు రావడంతో భయాందోళనకు గురవుతున్నారు జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరీ వెంకటస్వామి అన్నారు. చాలామంది ఉద్యోగులు ఉద్యమ సమయంలో కేసులు మోపబడ్డవాళ్ళు ఇప్పుడు విశ్రాంత ఉద్యోగులుగా ఉన్నారు. దాదాపుగా వారి వయస్సు ఇప్పుడు 70 పై చిలుకే ఉంటుంది. అందులో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. కావున గత ప్రభుత్వం కేసులు ఎత్తేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఇప్పుడు ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు ఊరట కలిగించేలా నేటి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వమైనా ఈ కేసులను ఎత్తివేసి ఉద్యోగులకు స్వేచ్ఛ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
7 అక్టోబరు 2024

## పిడిఎస్ రైస్ పట్టివేత: రూరల్ ఎస్ఐ రాముడు.



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అబాంగాపూర్ గ్రామంలో శివ లీల అనే మహిళకు చెందిన కిరాణా షాప్ లో 14 క్వింటాళ్ల పి.డి.ఎస్ రైస్, అదే గ్రామానికి చెందిన శెట్టి శేఖర్ వ్యక్తి ఇంట్లో 2.30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్ మరియు రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 16.30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి డిటి పంచనామానంతరం ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాముడు తెలిపారు.

### హాస్పటల్లో తిరుపతయ్యను పరామర్శించిన సంపత్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ ఆలయాలలో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత భర్త స్పృహ తప్పి పడిపోవడంతో వెంటనే అక్కడున్న ఎంపీ మల్లురవి మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్లు ఆలంపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స చేయించి మెరుగైన వైద్యం కొరకు కర్నూల్ లోని హామీలియా హాస్పిటల్ కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కర్నూల్ లోని హాస్పటల్లో చికిత్స పొందుతున్న సరితమ భర్త తిరుపతయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిగతులను డాక్టర్లతో కలిసి తెలుసుకున్నారు. తిరుపతయ్యకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పటల్ డాక్టర్లకు సూచించారు. ఈయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## మంత్రిని సన్మానించిన బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ ఇస్మాయిల్



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి , బాల బ్రహ్మేశ్వర స్వామి, ఆలయాలను దర్శించు కోవడానికి వచ్చిన రాష్ట్ర పరిశ్రమలు ,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును హరిత టూరిజం లోని బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ ఇటీవలే నూతనంగా ఎంపికైన ఇస్మాయిల్ ,మాజీ ఎంపీపీ బేగం గోకారి ,మంత్రి శ్రీధర్ బాబును, మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర ఇన్చార్జి సంపత్ కుమార్ ను ,షాలువతో ఘనంగా సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం రోజు అంగరంగ వైభవంగా జరుగుతుండడంతో జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ కుటుంబ సమేతంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలను నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయాల విశిష్టతల గురించి తెలియజేశారు. వీరి వెంట ఆలయ మాజీ ధర్మకర్త వెంకట రామయ్య శెట్టి, సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది బాబు, పి .ఈ. టి, బలగం నాగరాజు ,చంద్రశేఖర్, బీచుపల్లి ,వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అంకిళ్లలో విజయదశమికి లక్కీడ్రా

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న అంకీళ్ల గ్రామపంచాయతీ లోని విజయదశమి దసరా పండుగ సందర్భంగా గల్లీ దోస్తుల ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లక్కీ డ్రా లో పాల్గొనేవారు 100 రూపాయలు చెల్లించాలని తెలియజేశారు. 9703452125, 99855426163, 8074781762 ఈ ఫోన్ నెంబర్లకు గూగుల్ పే, ఫోన్ పే చేయాలని తెలిపారు. ఒకటవ బహుమతి బంగారు పుడక ఒక మాసం 50 పాయింట్లు ఉంటుందని తెలిపారు. 2వ బహుమతి వెండి అయితేచే క్కుడు బిల్ల మూడు తులాలు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న యువకులు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలి

### - రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం....





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దైవ మార్గం సన్మార్గమని ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండగ నిర్వహించారు, నాలుగవ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణతో వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు, ఈ సందర్భంగా ఆచారి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో మెమొంటో శాలువతో ఘనంగా సత్కరించారు, అదేవిధంగా సకల భువన బ్రహ్మాండాలకు రాజరాజేశ్వరీ దేవి ఆరాధ్య దేవత, మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈ దేవిని “అపరాజితాదేవి”గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది, రాజరాజేశ్వరి స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి, పరమేశ్వరుడి అంకం అమ్మకు ఆసనం, ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది, అదేవిధంగా దేవాలయంలో ఉదయం నుండి ప్రాతః కాల పూజలతో మొదలుకొని అభిషేకము, ప్రత్యేక అలంకరణ గావించి దంపతులచే రెండు పర్యాయాలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా, లలితా సహస్ర నామాలు వేద పండితులచే వేద పఠనం చేయడం జరిగింది, అనంతరం సాంస్కృతిక వినోద కార్యక్రమాలు, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ, విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది, సాయంత్రం బతుకమ్మ పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేశారు, బతుకమ్మ పాటలతో, దండియా కొలాటాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, అవోప అనుబంధ సంస్థల సభ్యులు తదితరులు ఉన్నారు.

## పోలీసుల అదుపులో వాహనాలు



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** ఊర్కొండ మండలం ఊర్కొండపేట శివారులోని గుట్టలపై ఎలాంటి అనుమతులు లేకుండా రాతి కడిలు తీస్తున్న దళారులకు చెందిన రెండు కంప్రెషర్ వాహనాలు, ఒక ట్రాక్టర్ ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. కల్వకుర్తి సీఐ నాగార్జున, స్థానిక ఎస్సై వీరబాబు తమ సిబ్బందితో అక్రమ మైనింగ్ చేస్తున్న స్థలాన్ని చేరుకొని అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్న వారి వాహనాలు స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున, ఎస్సై వీరబాబు మాట్లాడుతూ గుట్టలపై ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమమైన పద్ధతిలో బ్లాస్టింగ్ నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ప్రకృతి సంపద కొల్లగొట్టడంతో పాటు అభయాంజనేయ స్వామి సమీపంలో ఉన్న గుట్టలపై ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని దళారులకు వారు సూచించారు. కేసులు కాకుండా అధికారి పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం బయటకి పొక్కింది. అక్రమ మార్గాల ద్వారా సంపాదించడమే ధ్యేయంగా అధికార పార్టీ నాయకులు ముందుకు వెళుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారం అడ్డుపెట్టుకుని దళారీల అవతారం ఎత్తిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుట్టలను ధ్వంసం చేస్తున్న పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు. పోలీసులు అక్రమంగా మైనింగ్ చేస్తున్న వాహనాలను పట్టుకొస్తే వదిలిపెట్టాలని ఒత్తిడి తీసుకువచ్చి కేసులు కాకుండా జాగ్రత్త పడుతున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. గుట్టలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. పచ్చని చెట్లను పెంచాలని ప్రభుత్వాలు కోట్ల రూపాయలను వెచ్చించి మొక్కలను నాటించి సంరక్షిస్తున్నారని, అధికార పార్టీ నాయకులు పచ్చని పొదలు చెట్లతో ఉన్న గుట్టలను ధ్వంసం చేస్తున్నారని వీరి ఆగడాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రేపు శ్రీమాతా వైష్ణో దేవికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నవరాత్రిఉత్సవాల్లో భాగంగా అమ్మవారి వైభవాన్ని ఆత్మీయంగా తిలకించేందుకు జిల్లా కేంద్రం లోని యాద్గిర్ రోడ్డు కి ఉన్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయమం దగ్గర శ్రీమాతా వైష్ణో దేవికి ఘనంగా రేపు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంగిశెట్టి ఇందిర , లక్ష్మయ్య ఆధ్వర్యం లో విష్ణుస్వరూపుడైన అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తొమ్మిది అడుగుల దివ్య విగ్రహం భక్తుల సందర్శనకై ఏర్పాటు చేయబడిన మణిమకుట , శంఖ , చక్ర , వరద , అభియహస్తాల దివ్యమంగళ మూర్తికి నిత్యపూజాదికాలు జరగడం తో పాటు విశేషించి రేపు ప్రత్యేక పూజలు వైభోపేతంగా జరుగనున్నాయి. అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు చేరుకోవచ్చని ప్రముఖులు హాజరు అయ్యే అవకాశం ఉందని. అమ్మవారితో పాటూ అయ్యవారి అనుగ్రహన్ని పొందే ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవలసిందిగా పట్టణ మరియు పరిసర గ్రామ భక్తిజనావళిని వినయపూర్వకంగా ఆహ్వానించారు. ఉదయం అమ్మవారికి పూజలు, నైవేద్యం, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం సాయంత్రం 5:30 గం. శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీమహాలక్ష్మి శ్రీ లలితా దేవి అమ్మవారి సహస్రనామార్చన కుంకుమార్చన పుష్పార్చన మహా మంగళహారతి మంత్రపుష్పము ప్రసాద వినియోగము చేపట్టనున్నట్లు సంగిశెట్టి వెంకటరమణ సాగర్ సంధీయ రాణి తెలిపారు.

### శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో ఎరుపు రంగు చీరలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో మహిళలందరు కలిసి బతుకమ్మను పేర్చి అట్ల బతుకమ్మ వేడుకను ఆట పాటలతో ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, ధనరాజ్, రాములు, మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, గీత, హైమావతి, నిర్మల, కల్యాణి, ప్రశాంతి, రాజేశ్వరి, బాలకిష్టమ్మ, జంగమ్మ, తిరుపతమ్మ లు పాల్గొన్నారు.

## అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2006-2007 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. 17 సంవత్సరాలుగా ఎక్కడెక్కడో స్థిరపడ్డ స్నేహితులు ఒక్కసారిగా కలుసుకోవడంతో యోగక్షేమాలు తెలుసుకొని ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు నరహరి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, రాజయ్య, మోహన్ రెడ్డి , మాధవరెడ్డి, లాలూ, భగవంతు, గాలయ్య గౌడ్, శశికళ, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజ పాలనతో ప్రజలకు కొండంత ధైర్యంబీ ఆదిత్య రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బాధ్యత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ మరియు టాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి గోవింద్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేయడం జరిగింది. చెక్కులు అందుకున్న వారిలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నలుగురికి సాహెదా బేగం షరీఫద్దీన్,జి. స్పందన, ఆంజనేయులు,శ్రీనివాస చారీ, రంగస్వామి నగరాల వీణ, ఆయనష్ వాల్మీకి. ఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నేరుగా లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ధైర్యాన్ని,భరోసాని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు, రానున్న రోజుల్లో మరేనో సంక్షేమ పథకాలతో ప్రజల మనసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిరస్థాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శటమోని రామచంద్రి ,రైతు కమిటీ మండల అధ్యక్షులు పి రాముడు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గ్రామ ఉపాధ్యక్షుడు రామరాజు, మండల యూత్ కాంగ్రెస్ గంగాధర్, చందు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్,బహుజన రమేష్, వడ్డే సూరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.



**మద్దూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం ఉమ్మడి మండలంలోని నిడ్జింత పాఠశాల క్రీడా మైదానంలో ఏకే వాలీబాల్ అకాడమీ గుండుమల్ మరియు నిడ్జింత ఉన్నత పాఠశాల జట్ల మధ్య ఏర్పాటు చేసిన స్నేహ పూర్వక వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పై మక్కువ పెంచుకోవాలని.ప్రత్యేకంగా ఆటలకు సమయాన్ని కేటాయించాలన్నరు.ఈ కార్యక్రమంలో పిఇటీ కతలప్ప ,ఖదీర్, సాధిఖ్,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ధన్వాడ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన యంల్ఎ పర్ణిక రెడ్డి స్పాన్సర్ గా బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ ప్రీమియర్ లీగ్ -2 సీజన్ ను స్థానిక యంల్ఏ పర్ణిక రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రీమియర్ లీగ్ను బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ రెడ్డి స్పాన్సర్ చేస్తున్నారు. యంల్ ఏ మరియు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో వ్యవహరించి లీగ్ ను దిగ్విజయం చేయయాలని కోరారు.. తమ ఆహ్వానం మన్నించి విచ్చేసిన యంల్ఏ కి, బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాంచంద్రయ్య, ఉదయభాను, గోవేర్దన్ గౌడ్,మాకం సూరి, మల్లయ్య, శ్రీనివాసులు,కావాలి నరహరి ముదిరాజ్ మాధవరెడ్డి,నీరటి రామచంద్రయ్య ముదిరాజ్ రఘు, ఆర్గనైజర్స్ చక్రి, రవి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని మార్కెట్ యార్డులో ప్రత్యేక మండపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారు నాల్గవ రోజు ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ కోదండ రామస్వామి దేవాలయ అర్చకులు రామాచార్యులు మంత్రోచ్చారణ మధ్య భక్తులూ ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చే సమయంలో పరమేశ్వరుడు త్రిపురేశ్వరుడు గాను అమ్మ వారు త్రిపుర సుందరీ దేవిగా భక్తులతో పూజలు అందు కుంటారని నాలుగో రోజు విశిష్టతను పూజారి రామా చార్యులు వివరించారు. భక్తులతో మహిళలు అమ్మవారికి ప్రత్యేక లక్ష్మీఅష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామాలు, పఠనం గావించి సామూహిక కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని వితరణ చేశారు.మహిళలు,చిన్నారులు రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మను ఏర్పాటుచేసి బతుకమ్మను ఆడారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు చెవ్వ మురళి, సాయిశంకర్, హరిబాబు, శ్రీకాంత్, శివ, నరేష్, కిషోర్, బాలరాజు, మణిదీప్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించిన ఏపీ ప్రభుత్వం



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం జోగులాంబ దేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున పట్టు వస్త్రాలను అందిస్తున్నారు. ఆదివారం రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలను అందించడానికి రాగా ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆదివారం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులకు చైర్మన్ ఆలయ ఈవో కు కలెక్టర్ పట్టు వస్త్రాలను అందజేశారు. అంతకుముందు బాలబ్రిమేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలను కలెక్టర్ కుటుంబం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రి ఉత్సవాలలో పట్టు వస్త్రాలను అమ్మవారికి స్వామివారికి అందించడం చాలా సంతోషకరమని నూతనంగా ఎంపికైన చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి కలెక్టర్ ను అభినందించారు. వీరి వెంట పాలకమండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్నకు అఖిలపక్ష కమిటీ ఘన నివాళులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో జ్యోతిబాపూలే సర్కిల్లో కెబిఎస్ బ్యాంకు, అపోలో మెడికల్ ముందు స్వాతంత్ర్య ఉద్యమం లో ఎందరో వీరులు ఎందరో త్యాగధనులు మరెందరో విరోచిత పోరాట సూర్యులు మరుగున బడిన చరిత్ర నుండి పుట్టుకొస్తున్న అణగారిన వర్గాల ఆశాజ్యోతి వారిలో ఒకరు స్వాతంత్ర్య సమరయోధుడు రేనాట బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అత్యంత ప్రతిభావంతుడైన సమరశీల పోరాటయోధుడు వడ్డెర ఓబన్నకు ఐజ అఖిలపక్ష కమిటీ ఘన నివాళులర్పించింది. ఆదివారం ఐజ మండల కేంద్రంలో వడ్డెర ఓబన్న అన్ని కుల సంఘాల నాయకులతో అన్ని రాజకీయ పార్టీలతో కలిపి నివాళులర్పించి పూలమాల చేయడం జరిగింది. ఈయన కర్నూలు జిల్లాలో జన్మించాడు ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి వ్యక్తిగత సైనికుడు ఆనాడు తెల్ల దొరలను ఎదిరించి వీరోచితంగా పోరాడిన మహాయోధుడని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, చాకలి ఆంజనేయులు,రంగు మద్దిలేటి, కుర్వపల్లయ్య, ఠాగూర్ కృష్ణ, దండోరా ఆంజనేయులు, ఏక్లాస్ పుర%శీ% ఆంజనేయులు, ఏక్లాస్ పురం నర్సింలు, రైటర్ కొండ, తిమ్మప్ప, రాము,తదితరులు పాల్గొన్నారు.

## మూసీ తీర పేదల పాపం మీది కదా!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైద్రాబాద్ మూసీ నది తో పట్టణం మునిగిపోవదానికి కారణం కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు కాదా అని మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు.50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్,పదేళ్లు పాలించిన బి ఆర్ ఎస్ పార్టీలు అధికారంలో ఉంది అవినీతి అక్రమాలకు పాల్పడి మూసిని మూసేసి నేడు ఆరెండు పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు.నిజంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేదల ఇళ్లను తొలగించిన తర్వాత ప్రత్యామ్నాయం చూపడం కాదని ముందే ప్రత్యామ్నుయం చూపాలని డిమాండ్ చేశారు.కానీ హైడ్రా ప్రేరిత డ్రామాలోద్దు అని పేదలను రోడ్డు పాలు చేయొద్దన్నారు.కేసీఆర్ ప్రభుత్వం కాదు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇదే జరిగిందన్నారు. ఏళ్ల పాటు అధికార పార్టీల నాయకుల, అధికారుల పాపాల ఫలితమే హైదరాబాద్ మహా నగరాన్ని నిండా ముంచి వేస్తున్నదన్నారు.నిజంగా మూసీ సుందరీకరణ చేయాలనుకుంటే ముందు పేదలకు ప్రత్యామ్నాయం చూపాలన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో జడ్చర్ల లోని ప్రేమ్ రంగా గార్డెన్స్ లో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, రిటైర్డ్ గెజిటెడ్ లైబ్రేరియన్ జి.జయప్రకాష్,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవి ప్రకాష్,తెలుగు ఉపాధ్యాయులు అబ్దుల్ అలీమ్,ప్రధానోపాధ్యాయులు సుజాత,కూచిపూడి నృత్య శిక్షకురాలు బిందు మాధవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఇప్పుడు అతిథులుగా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, కౌన్సిలర్ దేశావళి సతీష్,పరిషత్ ప్రముఖులు ఉమ్మెత్తుల మహేశ్వర్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిగుళ్లపల్లి పద్మలీల,సంతోషి కిరణ్మయి,పరిషత్ బాధ్యులు దత్తు కుమార్,కృష్ణ మోహన్,జానకి రాములు, గోనెల రాధాకృష్ణ,నోముల కృష్ణయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య,చక్రవర్తుల రమణాచార్యులు పాల్గొన్నారు.

## తిక్క వీరేశ్వర స్వామి ఆలయంలో దొంగతనం



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి దొంగతనం జరిగింది అని ఆలయ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఆలయ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం యధావిధిగా ఆదివారం పూజ కోసం వచ్చిన వారు ఆలయం దగ్గరికి వచ్చి చూడగా గేటు తాలాలు ధ్వంసం చేసి దుండగులు హుండీ చోరీ చేసినట్టు గుర్తించి పోలీసులకు వెంటనే సమాచారం అందించారు. దీంతో ఆలయానికి చేరుకున్న ఎస్సై విజయభాస్కర్ చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీం డాగ్ స్క్వార్డ్ తో వివరాలు సేకరించి వీలైనంత త్వరలో నిందితులను పట్టుకొని వారు దోచుకున్న నగదు వివిధ వస్తువులను స్వాధీన పరుచుకునీ తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## ఆశయం హ్యాండ్ ఆఫ్ హెూప్ వారి సహకారంతో : ఉచిత ఆరోగ్య శిభిరం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం వేముల గ్రామపంచాయతిలో సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయత్రం 4 గంటల వరకు ఉచిత ఆరోగ్య శిభిరం ఆశయం హ్యాండ్ ఆఫ్ హెూప్ వారి సహకారంతో బ్రదర్ ఎ. డి ఎబినేజర్,పాస్టర్ డి. సువార్త రాజు మరియు సంఘ సభ్యులు బిలివర్స్ ఈస్టన్ చర్చి వేముల వారు నిర్వహిస్తున్నారు. వేముల గ్రామ ప్రజలు చుట్టుముట్టు ఉన్న తాండ వాసులు ఉపయోగించుకోగలరు. అన్నీ రకాల రక్త పరీక్షలు,దంత పరీక్షలు , కంటి పరీక్షలు ,బి . పి మరియు షుగరు ,ఎక్స్ రే మరియు ఈసీజీ ,అర్హులైన వారికి ఉచిత కళ్లజోళ్లు ఇవ్వబడును. పరీక్షల అనంతరం డాక్టర్లచే ఉచిత మందులు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో వేముల గ్రామ మాజీ సర్పంచ్ మరియు యం.పి.టి.సి .,వార్డు మెంబర్స్,గ్రామ పెద్దలు,యువకులు,గ్రామ ప్రజలు పాల్గొనగలరు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగని నర్సింగ్‌రావు



ఘట్‌కేసర్, మేజర్444న్యూస్(అక్టోబర్, 06): అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగని నర్సింగ్‌రావు అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలకు తీసుకువెళ్లాడానికి 182వ వారం నిత్యపూలమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మ్యాగని నర్సింగ్‌రావు హాజరై అంబేద్కర్ విగ్రహాని కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి రాజ్యాంగ నిర్మాణంతో పాటు భారత జాతి నిర్మాణం కోసం తపించిన మహనీయుడు అంబేద్కర్ అని, భావి భారత దేశం ఎలా ఉండా లో ముందే నిర్దేశించి మార్గం చూపి ముందు తరాలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. కులవ్యవస్థ నిర్మూలన, అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటాలు, కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశ య సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బండారి రాందాస్, అరుణ్, కె.సత్యం, మీసాల రాజేష్, ఎం.మైసయ్య, శ్రీను, నారాయణ, కె.నవీన్‌కుమార్, టి.శ్రీరామ్, ఇ.జగదీష్, దుర్గా ప్రసాద్, కళ్యాణ్, పి.శంకర్, వై.వెంకటేశ్వర్‌రావు, ఎస్.కృష్ణంరాజు, ఇ.విష్ణు, డి.భరత్, బిన్ను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టుబడ్డ నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్

- అక్రమార్కులపై కేసు నమోదు
- ఎస్ఐ కె. అరుణ్ కుమార్



సీజ్ చేసిన నకిలీ బ్యాటరీ డిస్టల్ వాటర్ బాటిల్స్ కాటన్స్

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06)ః సుమారు 180 నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్ కాటన్‌లు పట్టుబడ్డ సంఘటన నవాబ్‌పేట్ మండలం మూలమాడ గ్రామంలో చోటు చేసుకుంది. నవాబ్‌పేట్ ఎస్ఐ కె. అరుణ్ కుమార్ తెలిలిపిన వివరాల ప్రకారం.. పెద్ద మొత్తంలో సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో మూలమడ గ్రామానికి చెందిన బంట్వారం భోజిరెడ్డి తన ఇంట్లో నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ తయారు చేస్తున్నారనే పక్కా సమాచారంతో ట్రాస్క్ ఫోర్స్ పోలీసులు, నవాబుపేట్ పోలీసులు వారి ఇంటిపై దాడులు జరిపారు. సుమారు180 నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్ కాటన్లను, టిఎస్ 34టి 7010 నెంబర్ గల అశోక్ లీలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ వాటర్‌ను ఖాళీ బాటిల్స్ లో నింపి తాండూర్ తదితర ఆటోమొబైల్స్ దుకాణాలు అధికంగా ఉండే చోట అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటారని తెలిపారు. ఈ బ్యాటరీ వాటర్ విలువ సుమారు రూ.90వేలు ఉంటుందని తెలిపారు. అక్రమ బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న బంట్వారం బోజిరెడ్డి వాహన యజమాని రవికిరణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ వ్యాపారం,వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ గోకరి శ్రీలతా సురేష్‌గౌడ్‌లు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉం డి అందరూ సుభిక్షంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గం మొత్తం ఆధ్యాత్మిక చింతనలో నవరాత్రులు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో దుర్గామాత ఆలయం దగ్గర నెలకొల్పిన అమ్మవారి మండపంలో అమ్మవారికి 18 వ వార్డు కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన వివరించారు. అమ్మవారి కరుణ, కటాక్షాలు అందరిపై ఉండాలన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మండ ప నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ కో ఆప్షన్ సభ్యులు జగదీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, నాయకులు గోకరి జగదీశ్వర్‌గౌడ్, సంగారెడ్డి, శేఖర్ ముదిరాజ్, అంతారం నరేష్, చేగూరి రాజు, సుమన్‌గౌడ్, భుజంగరావు, రవీందర్, చేగూరి కుమార్, హెచ్ రాజు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు కడ్తాల్ మండల తహసీల్దార్ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపి మల్లు రవి
- ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు



తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06): కడ్తాల్ మండలంలో సోమవారం నిర్వహించనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల నూతన తహసీల్దార్ కార్యాలయ భవన ప్రారంభ నేపథ్యంలో తహసీల్దార్, ఆయన స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్, వెల్దండ మండలాల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటిచే ప్రారంభించనున్న అభివృద్ధి పనుల కార్యక్రమానికి ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పూలే, అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని విస్తరించేందుకు కృషి చేయాలి

## అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6): పూలే, అంబేద్కర్ ఆశయాలే దేశానికి మార్గదర్శకమని, వారి ఆలోచన విధానాన్ని విస్తరించేందుకు యువత కృషి చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో స్టడి సర్కిల్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మనువాదుల చేతుల్లో తరతరాలుగా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ కల్పించిన అవకాశాలతో అరకొరగా కొన్ని రంగాల్లో ప్రవేశం లభించినప్పటికీ అగ్రవర్ణాల చేతుల్లో వివక్ష నుంచి బయట పడటం లేదన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానత్వాన్ని సాధించేందుకు పూలే, అంబేద్కర్ విధానాలను ప్రతీ ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. మహనీయుల చరిత్రను కనుమరుగు చేసేందుకు మనువాద శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. యువత పూలే, అంబేద్కర్ ఆలోచన విధానాలను గడపగడపకు విస్తరించాలని, అప్పుడే ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేందర్, ప్రభాకర్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, డీవీఎంసీ సభ్యుడు దస్తప్ప, నాయకులు సాయిలు, వెంకటేశ్, సాయిలు, కవి, రచయిత మాసాని వెంకటయ్య, హనుమంతు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం

# దసర నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకున్న రామక్రిష్ణారెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 06)ః దసర నరరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని హుడాకాలనీలో 4వ రోజు ఏర్పాటుచేసిన మహాలక్ష్మీ దేవి అవతారంలో కొలువైన దుర్గాదేవి అమ్మవారిని కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా చేయడం అభినందనీయం

- వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి



వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06)ః వయోవృద్ధులు వికలాంగులకు మోమిన్ పెట్ లో స్థానికంగా ఎక్కడికైనా వెళ్లాలంటే అత్యవసర పరీక్షితుల్లో ప్రయాణించడానికి ఉచిత విద్యుత్ వాహనంను ముఖ్య అతిథిగా వికారాబాద్ డిఎస్పి ఎన్ శ్రీనివాసరెడ్డి ఎస్సై అరవింద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోమిన్ పేటకు చెందిన కీర్తిశేషులు దంపతులు మహంత్ రెడ్డి, స్వప్న గారి కుమారులు లక్ష్మికాంత్ రెడ్డి విష్ణు కాంత్ రెడ్డి లు స్వయంగా మోమిన్ పేట వాసుల కోసం ఉచిత ఎలక్ట్రిక్ వాహనంను సొంత డబ్బులతో ఇప్పించడం అభినందనీయం అన్నారు. ఇలా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ శాఖల రిటైర్డ్ అయిన అధికారులు వయోవృద్ధులు వికలాంగులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన యుద్ధ కళ కలరిపయట్టుకు పూర్వ వైభవం

## డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6):
మరిచిపోతున్న ప్రాచీన యుద్ధ కళ కలరి పయపట్టుకు పూర్వ వైభవం తీసుకురావడం అభినందనీయమని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్ యాదవ్ అన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కొడంగల్ మండల పరిధిలోని ఖాజఅహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన రమేశ్ నిర్వహిస్తున్న కలరిపయపట్టు శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత, చిన్నారులు, బాలికలు నేర్చుకుంటున్న కరాటే, కుంగ్‌ఫు లాంటి యుద్ధ క్రీడలకు మూలం కలరిపయట్టే నని పేర్కొన్నారు. ఈ యుద్ధ విద్య నేర్చుకోవడంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కలరిపయట్టు శిక్షణతో మానసిక ప్రశాంతత, శారీరక ధృఢత్వం, స్వీయ విశ్వాసానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు రమేశ్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఓం ప్రకాశ్, సయ్యద్ అంజద్, జగదీశ్,


కలరిపయట్టు శిక్షణ కేంద్రంలో చిన్నారులకు అరటి పండ్లు అందిస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్

వెంకట్‌రెడ్డి, రమేశ్‌బాబు, జగన్‌మోహన్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడి షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- మొమిన్‌పేట్ సీఐ నవీన్ కుమార్
- రౌడి షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ



రౌడి షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సీఐ,ఎస్ఐ.

నవాబుపేట్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 06)ః రౌడి షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని మొమిన్‌పేట్ సీఐ నవీన్ కుమార్ సూచించారు. ఆదివారం నవాబుపేట్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్స్‌గా నమోదు అయిన వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి వారికి సీఐ నవీన్ కుమార్,ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్‌లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రౌడ్ షీటర్లు తమ పని తము చేసుకోవాలని ఎలాంటి గొడవలకు వెళ్లోద్దని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు వెళ్లిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 06) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవి దేవాలయంలో ఆదివారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రోత్సవాలో భాగంగా అమ్మవారిని అలంకరణ చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. ఈ సందర్భంగా అలయ నిర్వహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# ప్రతి పౌరుడు స్వచ్ భారత్‌లో భాగస్వాములు కావాలి

## వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): ప్రతి పౌరుడు స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు తెలిపారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగడి సమీపంలోని బంగారు మైసమ్మ ఆలయం ఆవరణలో బిజెపి నాయకులు స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించే భక్తులు, వ్యర్థ పదార్థాలను అక్కడ ఏర్పాటు చేసిన చెత్తకుండీల వద్దనే వేయాలని ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, లెక్చరర్ జిన్నారం మోహన్ రెడ్డి ,విజయ కుమార్ ,మాజీ ఎంపీటీసీ శరణ రెడ్డి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నాగారంలో విజయవంతంగా భాజాపా సభ్యత్వ నమోదు


నాగారంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

కీసర,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపాలిటీలో భాజాపా సభ్యత్వాల నమోదు కార్యక్రమం విజయవంతమైంది. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఎస్వీ నగర్ రోడ్ నెంబర్ 2లో మేడ్చల్ మల్కాజిగిరి ఎండోమెంట్ సెల్ కన్వీనర్ బురజ సంతోషి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది. ఆదివారం జరిగిన భాజాపా సభ్యత్వాల కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర విచ్చేసి ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్సీ రాంచందర్, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డిలు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 300 పైచిలుకు సభ్యత్వాలు సంతోషి చేసినట్లు తెలియజేశారు. ఈరోజు 10 గంటలకి మెయిన్ రోడ్ శివాలయం దగ్గర సభ్యత్వాల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాయప్రోలు రాఘవ, నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి, మామిడి జంగారెడ్డి నాయకులు శ్రీరాములు, మల్రెడ్డి సతీష్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరంగ పాణి, వినయ్ కుమార్, మరియు కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం


వెంకటేశ్వర్ రావు (ఫైల్ ఫోటో)

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)ః ఇంటినుంచి బయటకు వెల్లిన వ్యక్తి ఆదృశ్యమైన సంగటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ కార్పోరేషన్ పర్వతాపూర్ సాయి ఐశ్వర్య కాలనీలో నివాసముంటున్న వెంటేశ్వర్ రావు(31) ప్రయివేటు ఉద్యోగి ఈ నెల 3వ తేదీన ఉదయం వికారాబాద్‌కి వెలుతున్నానని ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు దీంతో కుటుంభ సభ్యులు ఆచూకి కోసం తెలిసిన వారిని, స్నేహితులను విచారించి నా పలితం లేక పోవడంతో శనివారం మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమాతకు ప్రత్యేక పూజలు


దుర్గమాత పూజల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్, నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6):
దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గమాతకు మాజీ సర్పంచ్ బీ.పకీరప్ప, మల్లేశ్, నర్సన్‌గౌడ్, ఆంజనేయులు తదితరులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.

# ఘనంగా దుర్గామాత పూజా మహోత్సవం


పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 06)ః
కుల్కచర్ల మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ప్రతిమకు కాలనీవాసులు పూజా మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అమ్మవారి దీక్ష పూనుకొని నియమ నిష్ఠలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అమ్మవారు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిస్తుంది. ఉత్సవా కమిటీ సభ్యులు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## కొనసాగుతున్న శరన్నవ రాత్రుల ఉత్సవాలు
## "మహాలక్ష్మి దేవి అవతారంలో దుర్గాదేవి"



**అమరచింత, మేజర్ న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమరచింత మున్సిపాలిటీలో ఆదివారం దుర్గాదేవికి మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చేటట్లు అలంకరించారు. పట్టణంలోని సామ జగన్ వాడలో నెలకొల్పిన దుర్గాదేవి మండపంలో నిర్వాహకులు మహాలక్ష్మి దేవి అవతారంగా అలంకరించి ఎనిమిది లక్షల ఇరవై ఒకటి వేల రూపాయలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేటట్లు ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిస్తున్న దుర్గాదేవికి పూజలను నిర్వహించారు. అలాగే శ్రీకృష్ణ నగరంలో వెలసిన కాళికాదేవి ఆలయంలో దుర్గాదేవికి ఆరు లక్షల ముప్పై వేల రూపాయలతో మహాలక్ష్మి దేవి అవతారాన్ని భక్తులకు దర్శనమిచ్చేటట్లు ఏర్పాటు చేశారు. అలాగే విగ్నేశ్వర భవాని నగర్ లో నెలకొల్పిన దుర్గాదేవి మండపంలో గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చేటట్లు ఏర్పాటు చేశారు. ఆ మండపంలో దుర్గాదేవికి తిరుమల కృష్ణ హరిప్రియలు పూజలను నిర్వహించారు. పట్టణంలోని శివాజీనగర్‌లో దుర్గామాతకు భక్తులు పూజలను నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా రాత్రివేళలో మహిళలు బొడ్డెమ్మలతో, కోలాటలతో ఆటపాటలతో బతుకమ్మ పూజలను నిర్వహిస్తున్నారు.

## సమాజములో కార్మికులు, కర్షకులు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది.



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ కమ్యూనిస్టు నాయకురాలు ఎన్.ఎస్. లక్ష్మిదేవమ్మ సంస్మరణ సభలో మాజీ ఎమ్మెల్యే రావుల లక్ష్మీదేవమ్మ ఎన్నో ఉద్యమాలు నిర్మించినారని నా చిన్నతనం నుండి కూడా వారి కుటుంబం కమ్యూనిస్టు భావాలతో సమాజ సేవకు అంకితం అయినారని అన్నారు. పదవులతో ప్రమేయం లేకుండా ప్రజాసేవ ఏజండాగా కమ్యూనిస్టులు పనిచేస్తారని నా ఎన్నికలలో వారి సహకారం మరువలేనిది అని అన్నారు. పేద ప్రజల ఇండ్లకోసం,స్థలాల కోసం,అంగన్వాడీ,ఆశ వర్కర్స్ యూనియన్ల సమస్యల కోసం వారి కృషి అభినందనీయం అని కొనియాడారు. ఎన్.ఎస్. లక్ష్మీదేవమ్మ కు ఘనంగా రావుల చంద్రశేఖరరెడ్డి నివాళులు అర్పించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్ ఉన్నారు.

## వనపర్తి సంస్థానదీషులు రాజావారికి విజయాదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే రావుల



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** విజయదశమి సందర్భంగా వనపర్తి సంస్థానాదీషులు రాజ కృష్ణదేవరాయలు, వారి కుమారుడు అరుద్రదేవ్ ను మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డి కలసి వారికి శాలువా కప్పి దసరా పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా రాజు ను కలసి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీ అని రావుల అన్నారు. విజయదశమి సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని రావుల ఆకాంక్షించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జిల్లా మిడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కానాయ పల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్ ఉన్నారు.

# పట్టణములో రావుల చంద్రశేఖరరెడ్డి పర్యటన.

### - పలు పూజలు, సన్మాన,ప్రారంభ,పరమార్శలతో బీజీగా గడిపిన రావుల.



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆదివారం రావుల. చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి నవరాత్రుల సందర్భంగా అమ్మ వారి మండపాలు దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డు తీసుకున్న పలుస.శంకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మన్యం కుమారుడు ప్రారంభించిన శ్రీ వినాయక వీల్ పాయింట్ సందర్శించి వారిని అభినందించారు బాలాజీ వస్త్రమందిర్ నిర్వాహకులకు ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ సందర్భంగా ఓరుగంటి.మనోహర్ శర్మ కుమారుడు నాగరాజు సిద్ధాంతి కి పట్టువస్త్రాలు సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు. పలువురికి పరామర్శలు.బండారు.గోపాల్ తండ్రి లక్ష్మయ్య ఇటీవల మరణించారు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. బి.ఆర్.ఎస్ నాయకులు ఫజల్ అన్న అప్సర్ గుండే పోటుతో మరణించడం జరిగింది. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కీర్తిశేషులు యాసిన్ సార్ పెద్ద కుమారుడు తైసిక్ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి పరామర్శించారు. అనంతరం ఆంధ్రజ్యోతి విలేఖరి గంధం.దినేష్ ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రావుల చంద్రశేఖరరెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బి.ఆర్.ఎస్ నాయకులు పాన్ గల్.కృష్ణయ్య భార్య చెన్నమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అమ్మవారి మండపాలలో రావుల పూజలు కొత్తకోట కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వనపర్తి పట్టణములో నెహ్రూ కమ్యూనిటీ హాలు నందు ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి, జాత్ర నాయక్,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్, ఎం.డి.గౌస్, ఎన్.రమేష్, సయ్యద్. జమీల్, ఖాదర్, ముద్దాసార్, బాలు నాయుడు,మాజీ సర్పంచ్ యాదయ్య, కొత్తకోట. బాలయ్య మండల నాయకులు రఘువార్ధన్ రెడ్డి,మాధవ్ రెడ్డి, చెన్నారెడ్డి,నరేష్. నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ పాల్గొన్నారు.



## బిజెపి సభ్యత్వాలకు అపూర్వ స్పందన - బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్



**అమరచింత, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు అమరచింత మునిసిపాలిటీలో బిజెపి బలోపేతానికి బూత్ స్థాయి కమిటీలు సైనికుల కృషిచేసి బిజెపి సభ్యత్వాన్ని ప్రజలతో మమేకమై చేస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ ఆదివారం సూర్య రిపోర్టర్ తో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి సభ్యత్వాన్ని స్వీకరించుటకు ఎక్కువ శాతం ప్రజలలో స్పందన వస్తుందని క్యామ భాస్కర్ తెలిపారు. అమరచింత మున్సిపాలిటీలో 10 వార్డులలో బూత్ స్థాయి కమిటీల నాయకులు ప్రజల దగ్గరికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోది అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అన్నిటిని వివరిస్తూ ప్రజలకు బిజెపి సభ్యత్వాలను ఫోన్ యాప్ ల ద్వారా చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఎనిమిది వార్డులలో పద్దెనిమిది వందల సభ్యత్వాన్ని చేశారని తెలిపారు. ఈనెల 15 వరకు 3500 సభ్యత్వాలను చేయుటకు బిజెపి శ్రేణులందరూ లక్ష్యంగా పెట్టుకున్నారని భాస్కర్ తెలిపారు. పట్టణంలోని యువతి యువకులు స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాలను తీసుకొనుచున్నారని తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల వరకు బిజెపి బలోపేతం చేయుటకు కార్యకర్తలందరూ కృషి చేయుచున్నారని తెలిపారు.

## మేఘాన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో కమ్మరి వీధి 2 వ వార్డులో మరణించిన వడ్ల సురేందర్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి స్థానిక 2వ వార్డ్ ఇంచార్జ్ పి రంజిత్ కుమార్ వడ్ల సురేందర్ మరణించిన విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి కి తెలుపగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, కమ్మర్ రాజు, చుక్కయ్య శెట్టి, కమ్మర్ శేఖర్, శ్రీనివాసచారి, పానుగంటి అశోక్, 1వ వార్డు ఇంచార్జ్ చుక్క రాజు, దాసరాజు నరేష్ , పురుషోత్తం చారి, నాగరాజు చారి అజ్జు మారం సురేష్ ,యాదగిరి, శ్రీనివాసులు, అందరూ కలసి మరణించిన వడ్ల సురేందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## "ఎద్దుల" కాటన్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎద్దుల కాటన్స్ షోరూంను ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దినది నాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వస్త్ర మందిరాలు ఏర్పాటు చేయడం పట్టణాభివృద్ధిలో ఒక భాగమని ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757